టీటీడీలో హిందూయేతర ఉద్యోగుల తొలగింపు

• 18మందిపై చర్యలకు ఛైర్మన్ ఆదేశాలు

తిరుమల, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్) : హిందూయేతర ఉద్యోగులు, సిబ్బందిపై తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలకు ఉపక్రమించింది. విధుల్లో ఉన్నప్పుడు హిందూయేతర మత ఆచారాలు పాటించిన వారిపై చర్యలకు తితిదే సిద్ధమైంది. 1989 ఎండోమెంట్ యాక్ట్ 1060 మేరకు హిందూమత సంప్రదాయాలను అనుసరిస్తామని ప్రమాణం చేసి తితిదేలో ఉద్యోగం పొందిన కొందరు అన్యమతాలను అనుసరిస్తున్నట్లు గుర్తించారు. 18 మందిపై క్రమశిక్షణ చర్యలకు తితిదే ఆదేశాలు జారీ చేసింది. హిందూయేతర ఉద్యోగులను ఇతర విభాగాలకు బదిలీ చేయాలని నిర్ణయం తీసుకుంది. వీఆర్ఎస్ తీసుకునే వారికి అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు సూచనలతో ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. గతేడాది నవంబరు 18న తితిదే బోర్డు సమావేశంలో చేసిన తీర్మానం మేరకు చర్యలు తీసున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

భీమిలి బీచ్‌లో అక్రమ నిర్మాణాలపై ఆగ్రహం

• నివేదిక ఇవ్వాలని అధికారులకు హైకోర్టు ఆదేశం

అమరావతి, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్) : మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తెకు ఏపీ హైకోర్టు షాక్ ఇచ్చింది. విశాఖలో సీఆర్‌జెడ్ నింబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు జరపడంపై హైకోర్ట్ సీరియస్ అయ్యింది. మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి కుమార్తె నేహా రెడ్డి సీఆర్‌జెడ్ నిబంధనలు ఉల్లంఘించి చేసిన నిర్మాణాలపై బుధవారం హైకోర్ట్‌లో విచారణ జరిగింది. అక్రమ నిర్మాణాలపై వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ వేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా అధికారులపై హైకోర్ట్ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. నేహారెడ్డి చేస్తున్న నిర్మాణాలు సీఆర్‌జెడ్ పరిధిలో ఉన్నాయా.. ఒకవేల ఉంటే దాన్ని తొలగించేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారో నివేదిక ఇవ్వాలని సీఆర్‌జెడ్ అధికారులను అప్పట్లో హైకోర్టు ఆదేశించింది. అయితే తాము అడిగినప్పటికీ ఇంత వరకు సీఆర్‌జెడ్ అధికారులు నివేదిక ఇవ్వలేదని కోర్టుకు ప్రభుత్వ అధికారులు తెలిపారు. దీంతో సీరియస్ అయిన హైకోర్టు.. విశాఖ జిల్లా కలెక్టర్, విశాఖ కమిషనర్, సీఆర్‌జెడ్ మెంబర్ సెక్రటరీలతో కమిటీని నియమించింది. భీమునిపట్నం పరిధిలో సీఆర్‌జెడ్ నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు జరిగాయా.. నిర్మాణాలు జరిగితే ఎప్పుడు చేశారు.. వాటికి సంబంధించిన వివరాలు వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని హైకోర్ట్ ఆదేశాలు చేసింది. సిన్సియర్ అధికారులతో పరిశీలన చేయించాలని ఆదేశాలు జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా చేసిన నిర్మాణాలను కూల్చి వేయాలని ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ఆదేశించింది. నివేదిక ఇవ్వని పక్షంలో వచ్చే వారం కమిటీలో ఉన్న అధికారులు కోర్ట్ ముందు హాజరుకావాలని ధర్మాసనం ఆదేశాల్లో పేర్కొంది. విచారణ నివేదికను కూడా కోర్టు ముందు ఉంచాలని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేశారు. వచ్చే వారానికి కేసు విచారణ వాయిదా పడింది.

అంతుచిక్కని వ్యాధితో కోళ్లు

• కుదేలవుతున్న పౌల్ట్రీ పరిశ్రమ
• చికెన్ లవర్స్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక

విజయవాడ, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్) :ఏపీలో అంతుచిక్కని వ్యాధితో పౌల్ట్రీ పరిశ్రమ కుదేలవుతోంది.. ఒక్కసారిగా భారీ సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడటంతో పౌల్ట్రీ పరిశ్రమ దిక్కుతోచని స్థితిలో పడిరది. అంతుచిక్కని వైరస్ బారిన పడి నెలరోజుల్లోనే సుమారు 4 లక్షలకు పైగా కోళ్లు మరణించినట్లు తెలుస్తోంది. ఉభయగోదావరి జిల్లాల్లో 450 వరకు పౌల్ట్రీలు ఉండగా, 15 రోజుల్లోనే లక్షల్లో కోళ్లు మృత్యువాత పడినట్లు తెలుస్తోంది. ఈ వైరస్ వల్ల సగటున కోడికి రూ.300 వరకు నష్టం వస్తోందని పౌల్ట్రీ రైతులు వాపోతున్నారు. కోళ్ల మరణాలకు కారణాలపై అధికారులు సైతం అంచనాకు రాలేకపోతున్నారు. శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపామని, నివేదిక రావాల్సి ఉందని అంటున్నారు అధికారులు. అంతవరకు ఆరోగ్యంగా ఉన్న కోళ్లు అప్పటికప్పుడే కుప్పకూలి చనిపోతుండటంతో పౌల్ట్రీ రైతులు ఆందోళన చెందుతున్నారు. పౌల్ట్రీ పరిశ్రమలో కోళ్ల మరణాలు సాధారణమే అయినప్పటికీ ఈ రేంజ్ లో మరణాలు సంభవించటం పౌల్ట్రీ రైతులను కలవరపెడుతోంది.. అంతుచిక్కని వైరస్ వేగంగా వ్యాపిస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రైతులు. రోజురోజుకీ కోళ్ల మరణాల సంఖ్య పెరుగుతుండటంతో వినియోగదారులు చికెన్ కొనాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు. చికెన్‌కు గిరాకీ తగ్గటంతో అటు వ్యాపారులు, అంతుచిక్కని వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతుండటంతో పౌల్ట్రీ రైతులు సతమతం అవుతున్నారు. వైరస్ వ్యాప్తిని అరికట్టి పౌల్ట్రీ పరిశ్రమను ఆదుకోవాలని కోరుతున్నారు రైతులు.

పెట్టుబడిపై కాకుండా...
ప్రజాసేవపైనే దృష్టి సారిస్తున్నారు

• ఆధునిక ఆర్థో చికిత్సల్లో రెనోవా హవా
• అందుబాటులోకి అరుదైన సేవలు
• ఫ్రీగా 100 రోబోటిక్ మోకాలి శస్త్రచికిత్సలు
• సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
• రెనోవా ఇ.ఓ అండ్ రోబోటిక్ సర్జరీ విభాగం ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి05(నినాదం న్యూస్): పెట్టిన పెట్టుబడులను రాబట్టుకోవటంలో కాకుండా ప్రజాసేవపైనే దృష్టి సారించే వైద్య సంస్థల్లో రెనోవా గ్రూపు ఒకటని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.భవిష్యత్‌లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని యాజమాన్యానికి మంత్రి సూచించారు. బుధవారం బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లోని రెనోవా సెంచరీ హాస్పిటల్‌లో నూతనంగా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆర్థోపెడిక్స్ రొబోటిక్ విభాగం ఏర్పాటుచేసారు.దీనికి రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం,ఐఅండ్ పిఆర్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్యాతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. తన తల్లి,అత్తలకు రెనోవా ఆసుపత్రిలోనే మోకీలు మార్పిడి ఆపరేషన్లు జరిగాయన్నారు. హైదరాబాద్ ప్రపంచ వైద్య సేవల కేంద్రంగా మారుతోందని, అత్యుత్తమ చికిత్సల కోసం విదేశీయులు సైతం ఇక్కడకు వస్తున్నారని మంత్రి చెప్పారు. వైద్య రంగానికి ప్రభుత్వం మద్దతుగా నిలుస్తోందని గుర్తుచేసారు. ఆసుపత్రి యాజమాన్యాలు సైతం ఆ సహకారాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటున్నాయని ఆయన అభినందించారు. అనంతరం డాక్టర్ ఎ.బి. సుహాస్ మసిలామణి కన్సల్టెంట్ ఆర్థోపెడిక్స్ అండ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ మాట్లాడుతూ ఇందులో తనతో పాటు నలుగురు నిపుణులైన వైద్యులు సేవలు అందిస్తామని, అత్యాధునిక రోబోటిక్ సర్జరీ వ్యవస్థను హైదరాబాద్‌కు తీసుకొచ్చామని చెప్పారు.మోకాలి మార్పిడికి సంబంధించి ఎలాంటి ఆపరేషన్‌ను అయినా ఇది చేయగలదని వివరించారు.

మొదటి 100 రోబోటిక్ ఆపరేషన్లు ఉచితం....

రెనోవా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్థోపెడిక్స్, రోబోటిక్ సర్జరీ విభాగం ప్రారంభోత్సవ ఆఫర్‌గా, మొదటి 100 రోబోటిక్ మోకాలి మార్పిడి ఆపరేషన్లను "ఉచితం"గా చేస్తామని రెనోవా సెంచరీ హాస్పిటల్స్ ప్రకటించింది. ఈ ఉచిత పథకం కింద, రోబోతో చేసే ఆపరేషన్ ఖర్చును, మొత్తం ఆపరేషన్ ఖర్చు నుంచి రద్దు చేస్తామని తెలిపింది.

రోబోటిక్ సర్జరీ ప్రత్యేకతలు....

అత్యంత ఖచ్చితత్వంతో మి.మీ. కంటే తక్కువ ఎమక కోత, తక్కువ నొప్పి, అత్యున్నత రోగి సంతృప్తి, అత్యంత వేగంగా కోలుకోవడం, అవయవం ఖచ్చితమైన పొడవు పునరుద్ధరణ, ఆసుపత్రిలో తక్కువ కాలం బస, 3D వర్చువల్ మోడల్ వంటి చాలా ప్రయోజనాలు ఉన్నాయి.

ఆర్థోపెడిక్స్ చికిత్సల్లో మైలురాయి....

నూతనంగా ప్రారంభించిన ఈ విభాగం అత్యాధునిక ఆర్థోపెడిక్స్ వైద్య సంరక్షణ సేవల్లో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని,అత్యంత ప్రతిభావంతులైన, అనుభవజ్ఞులైన శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ ఎ.బి. సుహాస్ మసిలమణి, డాక్టర్ హిమకాంత్ లింగాల,డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి,గుర్రం, డాక్టర్ సామా అనూప్ రెడ్డిల నేతృత్వంలో ఈ విభాగం పని చేస్తుందని ఆసుపత్రి బాధ్యులు తెలిపారు. చికిత్సల్లో భాగంగా జాయింట్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సలో రోబోటిక్స్‌ను తాము ప్రవేశపెట్టామని, ఇది ప్రపంచంలోని అత్యంత అధునాతన రోబోటిక్ వ్యవస్థలలో ఒకటని వారు తెలిపారు.ఇది సంపూర్ణ తుంటి (హిప్ రీప్లేస్మెంట్), మోకాలు మార్పిడి, పార్శ్వ మోకాలు మార్పిడి (పార్షియల్ నీ రీప్లేస్మెంట్), పటెల్లో ఫెమోరల్ రీప్లేస్‌మెంట్, సవరణ (రివిజన్) సర్జరీలు వంటి విస్తృత శ్రేణి శస్త్రచికిత్సలను సైతం నిర్వహించగలదన్నారు. ఈ రోబోట్, శస్త్రచికిత్స సమయంలో రోగి అనాటమీని పునఃసృష్టించగలదని, వ్యక్తిగత 3డీ శస్త్రచికిత్సా ప్రణాళికను అందించగల ప్రత్యేక సామర్థ్యాన్ని కలిగి ఉందని వివరించారు. ఈ వ్యవస్థ అక్కుస్టాప్ హాప్టిక్స్- కలిగిన రోబోటిక్ చేయి, ఎమక కోతలలో సబ్-మిల్లీమీటర్ కచ్చితత్వంతో సర్జరీ చేస్తుందన్నారు.ఈ సాంకేతికతలో త్వరగా నొప్పిని తగ్గించగల సామర్థ్యం, వేగంగా కోలుకునే సమయం, కార్యకలాపాలను త్వరగా తిరిగి ప్రారంభించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రామసహాయం రఘురామ్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు, ఖమ్మం బలరాం నాయక్, పార్లమెంట్ సభ్యులు, మహబూబాబాద్,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, రాష్ట్ర ఐడిసీఎల్ ఛైర్మన్ విజయ్ బాబు, డా. శ్రీధర్ పెద్దిరెడ్డి రెనోవా ఎండీ అండ్ సీఈవో, రెనోవా హాస్పిటల్స్, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, డా బికెఎస్ శాస్త్రి, ఛైర్మన్ కార్డియాక్ సైన్సెస్, డా. జె.ఎం.కె.మూర్తి, చీఫ్ ఆఫ్ న్యూరాలజీ, డాక్టర్ హిమాకాంత్ లింగాల, కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ ఆంకోసర్జన్, డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి గుర్రం, కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ అండ్ చీఫ్ ట్రామా సర్జన్, డాక్టర్ అనూప్ రెడ్డి సామ, కన్సల్టెంట్ షోల్డర్, స్పోర్ట్స్ సర్జన్, శ్రీ రవీంద్రనాథ్ గరగ, సిఓఓ, రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, శ్రీ కృష్ణ, హెచ్ సి ఓ ఓ తో పాటు పలువురు వైద్యులు,ఇతర సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

ICICI Home Finance కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్‌ఫిన్ టవర్, అంధేరి కుర్లా రోడ్, జె.వి.నగర్, అంధేరి (ఇ), ముంబై - 400 059.

బ్రాంచ్ ఆఫీస్: సుప్రియా టవర్స్, 1వ అంతస్తు, డి. నెం. 5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ 522002. బ్రాంచ్ ఆఫీస్: డి: నెం. 16-11-20/6/6/1/1, 1వ అంతస్తు, టీవీ టవర్ ఎదురుగా, మలక్‌పేట, ముసారాంబాగ్ మెట్రో స్టేషన్ దగ్గర, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500036. బ్రాంచ్ ఆఫీస్: గ్రౌండ్ ఫ్లోర్, ఉషా కిరణ్ కాంప్లెక్స్, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500003. బ్రాంచ్ ఆఫీస్: డి. నెం: 8-12-5, 2వ అంతస్తు, పి.ఎస్.ఎన్. ఎస్టేట్, లోయర్ ట్యాంక్ బండ్ రోడ్, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-535003. బ్రాంచ్ ఆఫీస్: షాప్ నం. 8 & 9, 1వ అంతస్తు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ పక్కన, పార్క్ రోడ్, కర్నూలు- 518001. బ్రాంచ్ ఆఫీస్: 54-20-1బి, యూనిట్ నెం. 4, మూడవ అంతస్తు, సూర్య ప్రకాష్ స్క్వేర్, గురునానక్ కాలనీ, రెవెన్యూ వార్డ్ నెం. 2, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007. బ్రాంచ్ ఆఫీస్: డి.నెం: 47-3-22, గ్రౌండ్ ఫ్లోర్, 5వ లేన్, ద్వారకా నగర్, విశాఖపట్నం ఎ.పి. - 530016.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన (రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6)లో నిబంధనల క్రింద స్థిర ఆస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ తెలిపిన తేదిన వాటిని "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే" "అక్కడ ఏది ఉంటే అదే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన విక్రయించబడును. వాటి వివరాలు దిగువ విధముగా ఉన్నవి.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టబద్ధ వారసుల పేరు రుణ ఖాతా నెం.	తెలిసిన తాకట్టు రుణ భారముల ఏవైనా ఉంటే వాటితో సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరాలు	బకాయి మొత్తం	రిజర్వు ధర / బయానా	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది & సమయం	వేలం తేది కంటే ఒక రోజు ముందు	SARFAESI దశ
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(H)		(I)
1	కాళ్ల మురళి బాబు (రుణగ్రహీత) కాళ్ల మాల్యాది (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా నం. LHGTR00001411743	డి.నెం 60-7-308, మాచిరాజు వారి వీధి ఓల్డ్ గుంటూరు, రామాలయం దగ్గర, 158, గుంటూరు 522001.	రూ. 40,68,543/- (31 జనవరి, 25 నాటికి)	రూ. 29,65,500/- / రూ. 2,96,550/-	4 మార్చి, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు	11 మార్చి, 25 మ.2 గం.లు - మ.3 గం.లు	10 మార్చి, 25	లాంఛనప్రాయముగా స్వాధీనత
2	ఆస్తమా బేగం (రుణగ్రహీత) మహ్మద్ అబూబకర్ (సహ-రుణగ్రహీత) లోన్ ఖాతా నం. LHNDH00001400594 & LHNDH00001400595	ఇంటి నెం. 3-బి/1/5/3/ఎ/1 (ప్రటిఐఎన్ నం. 1194031900), ప్లాట్ నెం. 53 పార్ట్‌లో, సర్వే నెం. 16, 23, 24, 25 మరియు 26 యెర్రకుంట, కొత్తపేట్ గ్రామం, బాలాపూర్ మండలం, జలపల్లి మున్సిపాలిటీ క్రింద, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ.	రూ. 33,21,176/- (31 జనవరి, 25 నాటికి)	రూ. 32,17,500/- / రూ. 3,21,750/-	4 మార్చి, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు	11 మార్చి, 25 మ.2 గం.లు - మ.3 గం.లు	10 మార్చి, 25	లాంఛనప్రాయముగా స్వాధీనత
3	అయూబ్ అలీ (రుణగ్రహీత) సుల్తానా బేగం (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా నం. LHDSK00001499590 & LHDSK00001499606	ఫ్లాట్ నెం జి2 గ్రౌండ్ ఫ్లోర్ శ్రీ సాయి నిలయ టవర్స్ ఇం.నెం. 2204 మరియు 2 206 ఫ్లాట్ నెం 71 మరియు 733 సర్వే నెం 886 వాజ్ నగర్ మల్కాజ్‌గిరి మండలం మరియు జిహెచ్‌ఎంసి మేడ్చల్ మల్కాజ్‌గిరి మల్కాజ్‌గిరి 886 హైదరాబాద్ తెలంగాణ 500047	రూ. 26,14,875/- (31 జనవరి, 25 నాటికి)	రూ. 22,57,200/- / రూ. 2,25,720/-	4 మార్చి, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు	11 మార్చి, 25 మ.2 గం.లు - మ.3 గం.లు	10 మార్చి, 25	లాంఛనప్రాయముగా స్వాధీనత
4	శ్రీనివాసరావు కోవూరు (రుణగ్రహీత) కావూరు జ్యోతి (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా నెం. LHGTR00001423394	కర్లపాలెం గ్రామం నల్లమోతువారిపాలెం లలిత త్రిపుర సుందర ఆలయం సమీపంలో 289 గుంటూరు ఆంధ్రప్రదేశ్ 522111	రూ. 19,27,030/- (31 జనవరి, 25 నాటికి)	రూ. 21,87,548/- / రూ. 2,18,755/-	4 మార్చి, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు	11 మార్చి, 25 మ.2 గం.లు - మ.3 గం.లు	10 మార్చి, 25	లాంఛనప్రాయముగా స్వాధీనత
5	సత్యారావు గొల్లు (రుణగ్రహీత) శిరీష గొల్లు (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా నం. LHVNM00001289007	ఫ్లాట్ నెం: ఎఫ్ఎఫ్-3, 4వ అంతస్తు, బాలాజీ ఎన్‌క్లేవ్ ఫ్లాట్ నెం: 1, 2, లేన్ డి.నెం: 1-17/2-1, చాణక్య హాస్టల్ సమీపాన, విజయనగరం 1వ బిట్, విజెడ్ఎం విజయనగరం ఆంధ్రప్రదేశ్ 535001	రూ. 34,42,258/- (31 జనవరి, 25 నాటికి)	రూ. 23,54,400/- / రూ. 2,35,440/-	4 మార్చి, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు	11 మార్చి, 25 మ.2 గం.లు - మ.3 గం.లు	10 మార్చి, 25	లాంఛనప్రాయముగా స్వాధీనత
6	కొలిమి కరీముల్లా (రుణగ్రహీత) కె షాషావలి (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా నం. LHKN000001298214	ఫ్లాట్ నెం 304 2వ అంతస్తు విజె క్రెసెంట్ హైట్స్ ఫ్లాట్ నెం. 196 197 198 199 మరియు 196 197 200 మామిదాలపాడు గ్రామం స్టాంటాన్‌పురం జిపి 78 1 782 కర్నూలు-518004	రూ. 34,37,497/- (31 జనవరి, 25 నాటికి)	రూ. 24,62,400/- / రూ. 2,46,240/-	4 మార్చి, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు	11 మార్చి, 25 మ.2 గం.లు - మ.3 గం.లు	10 మార్చి, 25	లాంఛనప్రాయముగా స్వాధీనత
7	రేణిగుంట్ల (శ్రీనివాస్ (రుణగ్రహీత) భ్రమరాంబ రేణుగుంట్ల (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా నం. LHGTR00001391409	డి.నెం. 8-16-48/1ఎ డి.నెం.92/బి విస్తీర్ణం 54.14 చదరపు గజాలు అగతవరప్పాడు గ్రామ పంచాయతీ మంగళదాస్ నగర్ సమీపంలో 92/బి గుంటూరు ఆంధ్రప్రదేశ్ 522001	రూ. 15,10,126/- (31 జనవరి, 25 నాటికి)	రూ. 20,07,000/- / రూ. 2,00,700/-	4 మార్చి, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు	11 మార్చి, 25 మ.2 గం.లు - మ.3 గం.లు	10 మార్చి, 25	లాంఛనప్రాయముగా స్వాధీనత
8	కిషోర్ కుమార్ మణికొండ (రుణగ్రహీత) సరిత రావిల్ల (సహ-రుణగ్రహీత 1) రావిళ్ల నారాయణమ్మ (సహ-రుణగ్రహీత 2) రుణ ఖాతా నెం. NHVJW00001376944	గన్నవరం ఉప జిల్లా, విజయవాడ తూర్పు ఆర్‌డి, కృష్ణా జిల్లా, గన్నవరం మండలం అల్లావరం గ్రామంలోని సర్వే నెం. 75/2బి, 2సి, వార్డు నెం.3, డోర్ నెం. 3-95లో ఉన్న లేఅవుట్‌లోని ప్లాట్ నెం. 82లో నిర్మించిన ఇల్లు.	రూ. 87,47,654/- (31 జనవరి, 25 నాటికి)	రూ. 69,74,946/- / రూ. 6,97,495/-	4 మార్చి, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు	11 మార్చి, 25 మ.2 గం.లు - మ.3 గం.లు	10 మార్చి, 25	లాంఛనప్రాయముగా స్వాధీనత
9	కిషోర్ కుమార్ మణికొండ (రుణగ్రహీత) సరిత రావిల్ల సహ రుణగ్రహీత 1) రావిళ్ల నారాయణమ్మ (సహ-రుణగ్రహీత 2) రుణ ఖాతా నెం. NHVJW00001376947	ప్లాట్ నెం. 2417లో నిర్మించిన ఇల్లు, ఆర్ఎస్ నెం. 17భాగం, డోర్ నెం. 43-49-15 ముత్యాలంపాడు, అజిత్ సింగ్ నగర్, విజయవాడ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, జిల్లా రిజిస్ట్రార్ విజయవాడ, కృష్ణా జిల్లా.	రూ. 97,97,000/- (31 జనవరి, 25 నాటికి)	రూ. 91,12,500/- / రూ. 9,11,250/-	4 మార్చి, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు	11 మార్చి, 25 మ.2 గం.లు - మ.3 గం.లు	10 మార్చి, 25	లాంఛనప్రాయముగా స్వాధీనత
10	నేలటూరి మోషే (రుణగ్రహీత) నేలటూరి రోజా రాణి, 1) నేలటూరి (సహ-రుణగ్రహీత 1) ఎం వీరయ్య (సహ-రుణగ్రహీత 2) నేలటూరి దీన కుమారి (సహ-రుణగ్రహీత 3) రుణ ఖాతా నం. LHGTR00001314586	డి.నెం. 64/ఎ నల్లపాడు సబ్ డివిజన్ అస్సెస్‌మెంట్ నెం. 374 చినపలకలూరు గ్రామ పంచాయతీ ఎన్ఎ గుంటూరు ఆంధ్రప్రదేశ్ 522005	రూ. 11,70,542/- (31 జనవరి, 25 నాటికి)	రూ. 16,33,500/- / రూ. 1,63,350/-	4 మార్చి, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు	11 మార్చి, 25 మ.2 గం.లు - మ.3 గం.లు	10 మార్చి, 25	లాంఛనప్రాయముగా స్వాధీనత
11	వెంకట రమణ వి (రుణగ్రహీత) వెలివేంది ఇందిర (సహ-రుణగ్రహీత 1) రవితేజ వెలివేంది (సహ-రుణగ్రహీత 2) రుణ ఖాతా నం. NHKKN00000848460	మొండల్ పరవాడ, అనకాపల్లి రిజిస్ట్రేషన్ జిల్లా, ఉప జిల్లా-లంకెలపాలెం. విశాఖపట్నం జిల్లా, పెంటసీమ బోనంగి రెవెన్యూ గ్రామంలోని ప్లాట్ నెం. 32, సర్వే నెం. 38/1,38/2, & 42/2లో నిర్మించిన ఇల్లు.	రూ. 11,97,539/- (31 జనవరి, 25 నాటికి)	రూ. 51,16,500/- / రూ. 5,11,650/-	4 మార్చి, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు	11 మార్చి, 25 మ.2 గం.లు - మ.3 గం.లు	10 మార్చి, 25	లాంఛనప్రాయముగా స్వాధీనత
12	రంపా మనోజ్ కుమార్ (రుణగ్రహీత) రంపా లక్ష్మి (సహ-రుణగ్రహీత 1) రుణ ఖాతా నం. LHVPM00001385056	ఫ్లాట్ నెం బి 302. నోవాస్ ఫ్లోరెన్స్, గాజువాక, సర్వే నెం 305 11 307 1 ఎ, విశాఖపట్నం 530026	రూ. 49,06,440/- (31 జనవరి, 25 నాటికి)	రూ. 49,60,800/- / రూ. 4,96,080/-	4 మార్చి, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు	11 మార్చి, 25 మ.2 గం.లు - మ.3 గం.లు	10 మార్చి, 25	లాంఛనప్రాయముగా స్వాధీనత
13	బొట్ల పద్మావతి (రుణగ్రహీత) బొట్ల హారిక (సహ-రుణగ్రహీత 1) రుణ ఖాతా నం. LHVJW00001465056	ఆర్ఎస్ నెం. 63/2, ఫ్లాట్ నెం. 77, డోర్ నెం. 6-122, రాయనపాడు గ్రామం, విజయవాడ రూరల్ మండలం, ఎన్‌టీఆర్ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.	రూ. 29,14,551/- (31 జనవరి, 25 నాటికి)	రూ. 27,07,380/- / రూ. 2,70,738/-	4 మార్చి, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు	11 మార్చి, 25 మ.2 గం.లు - మ.3 గం.లు	10 మార్చి, 25	లాంఛనప్రాయముగా స్వాధీనత

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **మ్యాటెక్స్ నెట్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క వెబ్‌సైట్ (URL Link-https://assets.matexauctions.com)లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు తెలిపిన మొత్తం బకాయిలు మరియు **10 మార్చి, 25న సాయంత్రం 5.00** గంటలలోపు లేదా వరకు తదుపరి వడ్డీతో చెల్లించడానికి చివరి అవకాశముగా నోటీస్ ఇవ్వబడింది. లేనిపో సెక్యూర్డ్ ఆస్తులు పైన పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.

కాగోరు బిడ్డర్(లు) ఆర్థికలీ పైన పేర్కొన్న **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో బయానా (ఇఎండి) RTGS/ డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇని చూడండిను **10 మార్చి, 25న సా. 04:00 గం.లకు** లేదా అంతకంటే ముందు దాఖలు చేయవలెను. కాగోరు బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్థికలీ పైన పేర్కొన్న **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** బ్రాంచ్ ఆఫీస్ చిరునామా వద్ద **10 మార్చి, 25న సాయంత్రం 05.00 గం.లకు** లేదా ఆలోగా దాఖలు చేయవలెను. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) ఆర్థికలీ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ చిరునామా వద్ద చెల్లించబడేలా **"ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్- ఆక్షన్"** పేరున సేషనల్‌లీ/షెడ్యూల్ బ్యాంక్ నుండి ఉండవలెను. తనిఖీ, వేలం యొక్క నిబంధనలు మరియు షరతులకు లేదా బెందర్ల దాఖలుకు సంబంధించి ఏదేని తదుపరి సృష్టికరణల కొరకు **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ క